RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 39 | పేజీలు : 4 | సోమవారం 10 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## ఇక ఈ కాల్స్ వస్తే టెన్షన్ అక్కర్లేదు

- కొత్త నంబర్లతో గుర్తించొచ్చు!
- యుటిలిటీ, లాజిస్టిక్స్ సంస్థలకు 1601 సిరీస్ నంబర్లు
- ఇందులోకి విద్యుత్, నీరు, గ్యాస్, ఎల్‌పీజీ సంస్థలు
- కొరియర్, పార్సిల్, లాజిస్టిక్స్ సంస్థలకూ వర్తింపు
- నకిలీ కాల్స్, మోసాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యం
- అర్హత ఉన్న సంస్థలకు నంబర్లు కేటాయింపు
- తొలి దశ మార్పును 90 రోజుల్లో పూర్తి

## వైసీపీ రౌడీ మూకలు రాజకీయ హత్యలకు పాల్పడుతున్నాయి

- ఏపీ మంత్రి టీజీ భరత్
- కర్నూలులో కలకలం రేకెత్తించిన ఇంతియాజ్ హత్య
- జిల్లాలో వైసీపీ రౌడీ మూకలు హత్యాయత్నాలు చేస్తున్నాయన్న భరత్
- వైసీపీ నేతలు చేసిన అక్రమ భూకబ్జాలను ఇంతియాజ్ బయటపెట్టారని వెల్లడి



**అమరావతి**

కర్నూలులో టీడీపీ కార్యకర్త ఇంతియాజ్ దారుణ హత్య స్థానికంగా తీవ్ర కలకలం రేకెత్తించింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ నాయకులు రాజకీయ హత్యలు, అరాచకాలకు పాల్పడుతున్నారంటూ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్రస్థాయిలో - మిగతా3లో

## చట్టం ఏమైనా మీ చుట్టమా?

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బొత్స సత్యనారాయణ
- డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు శాంతియుతంగా నిరసన చేపడితే అడ్డుకోవడమే కాకుండా లాఠీచార్జ్ చేస్తారా?
- చట్టం ఏమైనా మీ చుట్టం అనుకుంటున్నారా? అంటూ ఆగ్రహం





## బాలినేని, దామచర్ల రగడపై టీడీపీ, జనసేన నాయకత్వాలు సీరియస్

- ఒంగోలులో బాలినేని, దామచర్ల మధ్య తీవ్రమైన మాటల యుద్ధం
- తీవ్రంగా స్పందించిన టీడీపీ, జనసేన అధిష్టానాలు
- ఇద్దరు నేతలకు ఫోన్లు చేసి సంయమనం పాటించాలని సూచన

# 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం

- 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట
- కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 22-ఏ జాబితాలో భూములపై రైతులు, మాజీ సైనికుల ఫిర్యాదు
- జాబితా నుంచి భూములను తొలగించాలని కలెక్టర్‌కు తక్షణ ఆదేశం
- 830 కుటుంబాలకు చెందిన 2,745 ఎకరాలకు విముక్తి
- లబ్ధిదారులకు 1-బి అడంగల్ పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి



**అమరావతి**

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22-ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు హక్కుగా సంక్రమించిన భూములను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న చంద్రబాబు, ప్రజలకు మేలు చేసేలా అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. సీఎం ఆదేశాలతో ఉనికిలి, కలిదిండి, వైవాక గ్రామాలకు చెందిన 830 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వారికి సంబంధించిన 2,745 ఎకరాల భూములను - మిగతా3లో

## భారత రుతుపవనాలకు 'డాల్ఫిన్' దెబ్బ

- 4,000 కి.మీ. దూరం నుంచే ప్రభావం!
- దేశంలో బలహీనపడుతున్న రుతుపవనాలకు కారణమవుతున్న డాల్ఫిన్ టైఫూన్
- పసిఫిక్ మహాసముద్రంలో మార్పులతో బంగాళాఖాతంలో తగ్గిన అల్పపీడనాలు
- దాదాపు 4,000 కిలోమీటర్ల దూరం నుంచే వాతావరణంలో మార్పులు



## 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'

- 10 లక్షల మందికి పైగా తరలింపు
- తూర్పు చైనాను అతలాకుతలం చేస్తున్న డాల్ఫిన్ టైఫూన్
- 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- వేలాది విమానాలు, రైళ్లు రద్దు.. స్తంభించిన జనజీవనం
- ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తివంతమైన తుఫాను ఇదే
- రాజధాని బీజింగ్ సహా 10 ప్రావిన్సులకు భారీ వర్షాల హెచ్చరిక



## నాగార్జునసాగర్‌లో వైభవంగా

# మహా వరుణ యాగం

- పాల్గొన్న మంత్రి ఉత్తమ్ దంపతులు
- విస్తారంగా వర్షాలు కురవాలని తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం
- 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో యాగం
- వరుణ యాగం పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులు



**నల్గొండ**

నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో వరుణ యాగం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులన్నీ జలకళతో నిండాలని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ ప్రాంగణంలో 'మహా వరుణ యాగం' ప్రారంభించింది. ఈ తెల్లవారుజామున నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - పద్మావతి దంపతులు ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును శాస్త్రోక్తంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాగం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే పూర్ణాహుతి కార్యక్రమంతో ముగియనుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ క్రతువులో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖలతో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.
డ్యామ్‌లు, చెరువుల్లో నీటిమట్టాలు పెరిగి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంది.



## ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

- పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్
- దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి కేటీఆర్ నివాళి
- పెద్ది కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ
- ప్రజల హృదయాల్లో పెద్ది చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడిన కేటీఆర్

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకోం



- పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదు
- కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారు

**హైదరాబాద్:**

పరిపాలనలో లోపంతోనే అధికారులపై ఆరోపణలు వస్తున్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నార న్నారు. న్యాయస్థానాల ఆదేశాలున్నా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో రామచందర్‌రావు చిట్‌చాట్ నిర్వహించారు. "ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చూస్తూ ఊరుకోం. క్యూర్‌పై ఆగస్ట్ 15 తర్వాత భాజపా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తాం.

సోమవారం 10 ఆగస్టు 2026

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# జనం కై... పయ్యావుల ప్రజా దర్బార్..!!

అనంత జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహణలి రాంనగర్‌లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహణ.







**అనంతపురం ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.**

అనంతపురంలోని రామ్‌నగర్‌లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉదయం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు,నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను,వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాలను ప్రజలు మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా పరిశీలించారు. సమస్యల వివరాలను సంబంధిత వ్యక్తుల నుంచి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి...ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం పట్ల ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని పరిశీలిస్తూ... సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించడమే లక్ష్యంగా మంత్రి పయ్యావుల కేశవ్ ముందుకు సాగుతున్నారు.అనంతపురం రామ్‌నగర్‌లో నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

# మాతృభూమికై.... మురళి ప్రాణం త్యాగం..!!

**.... జిల్లా కేంద్రం పుట్టపర్తిలో...అమర జవాన్ మురళీ నాయక్ విగ్రహ ఆవిష్కరణ.**
**.... జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ.**
**....దేశం కోసం మురళీ నాయక్ చేసిన త్యాగం రాబోయే తరాలకు ప్రేరణదాయకం**
**....అమర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందిలి**





**పుట్టపర్తి ఆగస్టు 10: సీమ వార్త సాయంత్రం.**

దేశ సరిహద్దు రక్షణలో ప్రాణాలను అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన అమర జవాన్ మురళీ నాయక్ జ్ఞాపకార్థం పుట్టపర్తి శిల్పారామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అమర జవాన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "2025 మే 9న జమ్మూ కాశ్మీర్ సరిహద్దులోని నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ బలగాలు జరిపిన కాల్పులను ధీటుగా ఎదుర్కొంటూ మురళీ నాయక్ అత్యున్నత త్యాగం చేశారు. చిన్న వయస్సులోనే దేశం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం వర్ణనాతీతం. ఆయన ధైర్యసాహసాలు, దేశభక్తి రాబోయే తరాలకు, జిల్లా యువతకు నిరంతరం ప్రేరణగా నిలుస్తాయి. అమర వీరుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు."

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "మాతృభూమి రక్షణ కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ అమరత్వం అమూల్యమైనది. సరిహద్దుల్లో మన సైనికులు అహర్నిశలు శ్రమిస్తుండటం వల్లే మనమందరం సురక్షితంగా ఉన్నాం. ఆయన వీరగాథను శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలు ఎప్పటికీ గుర్తుంచు కుంటారన్నారు." ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ ,జిల్లా స్థాయి అధికారులు, ఆర్మీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అమర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అమర వీరుడికి శ్రద్ధాంజలి ఘటించారు.









# లైంగిక సంక్రమణపై ఆవేర్నెస్ ఉండాలి..!!

**.....హెచ్ఐవీ/ఎయిడ్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి**
**.....ఎయిడ్స్ అవగాహనపై పోస్టర్లు, బుక్‌లెట్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**





**అనంతపురము, ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.**

హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు లైంగిక సంక్రమణ వ్యాధుల నివారణ, పరీక్షలు, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించనున్న విస్తృత స్థాయి సమాచార, విద్యా మరియు కమ్యూనికేషన్ కార్యక్రమాల పోస్టర్లు, బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సోమవారం రెవెన్యూ భవన్ నందు విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ, హెచ్ఐవీ నియంత్రణలో ప్రజల అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు. హెచ్ఐవీ వ్యాప్తిని నివారించడం, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం, చికిత్సను సకాలంలో పొందడం మరియు హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులపై వివక్షను తొలగించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12, 2026 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక ఐఈసీ కార్యక్రమాల ద్వారా హెచ్ఐవీ నివారణ చర్యలు, స్వచ్ఛంద హెచ్ఐవీ పరీక్షల ప్రాముఖ్యత, చికిత్సను నిరంతరంగా కొనసాగించాల్సిన అవసరం, అలాగే హెచ్ఐవీ పట్ల సమాజంలో ఉన్న అపోహలు మరియు వివక్షను తొలగించే అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. జయలక్ష్మి మాట్లాడుతూ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత, అధిక ప్రమాదంలో ఉన్న వర్గాలు మరియు సాధారణ ప్రజలకు చేరువయ్యేలా పోస్టర్లు, కరపత్రాలు, అవగాహన సమావేశాలు, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలు తదితర మార్గాల ద్వారా ప్రచారం నిర్వహించనున్నట్లు వివరించారు.జిల్లా సూపర్వైజర్ జి.వి. రమణ మాట్లాడుతూ, ఈ రెండు నెలల కాలంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు లైంగిక సంక్రమణ వ్యాధులపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే హెచ్ఐవీ సంక్రమణకు అధిక అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా, మొబైల్ ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి మలోల, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, ఇతర జిల్లా అధికారులు, లింక్ వర్కర్స్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ రమేష్ యాదవ్, వారి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తా"ఢీ"పత్రిలో తగ్గేదెలేద్..!!

**కేతిరెడ్డి ఇంటి వద్ద తోపులాట....**
**పోలీసులు అడ్డుకున్నా వెనక్కి తగ్గని వైసీపీ.**
**డీఎస్సీ నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**
**కేతిరెడ్డి ఇంటి సమీపంలో సభ నిర్వహణ**







**తాడిపత్రి , ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం :**

తాడిపత్రి పట్టణంలో సోమవారం రోజంతా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ ఒకేరోజు వేర్వేరు కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. టీడీపీ తరపున ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం'బి కార్యక్రమం చేపట్టగా, డీఎస్సీలో జరిగిన అక్రమాలను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించేందుకు వైసీపీ పిలుపునిచ్చింది.

**టీడీపీ కార్యక్రమం రద్దు... విందుతో ముగింపు**

ఉదయం నుంచే టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున జేసీ నివాసం వద్దకు చేరుకున్నారు. అయితే శాంతిభద్రతల దృష్ట్యా అనుమతి లేదంటూ పోలీసులు తెలపడంతో టీడీపీ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. అనంతరం జేసీ ఇంటి వద్దనే కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు.

**కేతిరెడ్డి ఇంటి వద్ద తోపులాట**

ఇదే సమయంలో డీఎస్సీ నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కేతిరెడ్డి వైసీపీ కార్యకర్తలతో కలిసి ర్యాలీకి బయలుదేరగా పోలీసులు అడ్డగించారు. దీంతో కేతిరెడ్డి – పోలీసులు – కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. దీంతో పట్టణంలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

**పోలీసులు అడ్డుకున్నా వెనక్కి తగ్గని వైసీపీ**



పోలీసులు అడ్డుకున్నా వెనక్కి తగ్గని వైసీపీ నేతలు కేతిరెడ్డి ఇంటి వద్దే బహిరంగ సభ నిర్వహణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభలో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. పోలీసులు టీడీపీ కండువాలు కప్పుకుని పనిచేస్తున్నారు. జేసీ చెప్పినట్లుగా విధులు నిర్వహిస్తున్నా రు. అన్ని అనుమతులు ఉన్నా శాంతియుత నిరసనకు వెళ్లనివ్వడం లేదు. ఇది దుర్మార్గం" అని ఆరోపించారు.

**"జేసీ తాటాకు చెప్పులకు తాడిపత్రిలో ఎవరు భయపడరు.**

ఈరోజు మమ్మల్ని అడ్డుకుంటున్న పోలీసులే రేపు మిమ్మల్ని కూడా అడ్డుకుంటారు" అని హెచ్చరించారు. నియోజ కవర్గంలో వారికి ఎంత బలం ఉందో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అంతే బలం ఉంది. ప్రతి కార్యకర్త మనకు అండగా ఉంటాడు. ఎవరు భయపడాల్సిన అవసరం లేదు" అని పిలుపునిచ్చారు.

**పోలీసుల వాదన**

ఈ వివాదంపై సీఐ ఆరోహణరావు స్పందిస్తూ "శాంతి భద్రతల దృష్ట్యా ఒకేరోజు రెండు పార్టీల కార్యక్రమాలకు అనుమతి ఇవ్వలేదు. పట్టణంలో అదనపు పోలీస్ బలగాలను మోహరించాం. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు" అని తెలిపారు.తాడిపత్రిలో ఒకవైపు టీడీపీ విందు, మరోవైపు వైసీపీ నిరసన సభ జరగడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# నేటి లోపు అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం



**అమరాపురం ఆగస్టు 10 సీమవార్త సాయంత్రం** అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు నేడు అనగా మంగళవారం సాయంత్రంలోపు జూనియర్ కళాశాల కార్యాలయము నందు ఫిజిక్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రామకృష్ణ నాయక్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంఎస్సీ ఫిజిక్స్ నందు కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన రికార్డులను నేటిలోపు జూనియర్ కళాశాల కార్యాలయం నందు అందజేయాల్సి ఉంటుందని ఆయన సూచించారు.

## రేషన్ షాప్ ప్రారంభించిన టిడిపి నాయకులు





**అమరాపురం ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని కాచికుంట గ్రామంలో సోమవారం 16వ రేషన్ షాపును టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన రేషన్ షాప్ డీలర్ గా టిడిపి యువ నాయకుడు మంజునాథ్ సమక్షంలో నాయకులు రిబ్బన్ కట్ చేసి రేషన్ షాపును ప్రారంభించి, లబ్ధిదారులకు రేషన్ను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసే నిత్యవసర సరుకులను సక్రమంగా కార్డు లబ్ధిదారులకు అందజేసి మంచి పేరు తీసుకోవాలని నూతన డీలర్ మంజునాథ్ కు నాయకులు సూచించారు. అనంతరం విచ్చేసిన ప్రముఖులను డీలర్ మంజునాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు, దాదా పీర్, మాజీ సర్పంచ్ ప్రకాష్, పంచాయతీ టిడిపి కన్వీనర్ ఆనంద్, యువ నాయకుడు వివేక్,ధనుంజయ, ఆనందప్ప, మాజీ డీలర్ నాగప్ప, నాగరాజు, మంజునాథ్, లింగన్న, నాగేంద్రప్ప, రామన్న, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**సోమందేపల్లి ఆగస్టు 10 సీమ వార్త** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మంత్రి సవితమ్మ సూచనలతో టీడీపీ పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, మండల కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర వాల్మీకి బోయ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి నిరసనల్లో...
## అగ్ర నేతలతో పాలే జయరాం నాయక్.



**గోరంట్ల ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.** తాడిపత్రి పట్టణంలో మెగా డీఎస్సీ నిరసన కార్యక్రమాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలతో గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ పాల్గొన్నారు. డీఎస్సీలో జరిగిన అక్రమాల పైన సీబీఐ విచారణ చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా తాడిపత్రిలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనెందుకు విచ్చేసిన వైయస్ ఆర్ సీపీ రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో కలిసి మాట్లాడడం జరిగింది పెద్దలు ఆప్యాయంగా పలకరించి జయరాం నాయక్ బాగున్నావా అంటూ నిన్న జరిగిన గోరంట్ల మండలంలో జరిగిన నిరసన కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలనీ పిలుపునివ్వడం జరిగిందన్నారు.

# ఉద్యోగాల భర్తీలో భారీ అవినీతి.

.....డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి.
...డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలి.
...పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 10,000 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.
నిద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.
వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత





**కదిరి ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బియస్.మక్బూల్ సూచనల మేరకు వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో డీఎస్సీ అక్రమాలపై నైతిక బాధ్యత వహిస్తూ డాక్టర్ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కదిరి పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి తాహసిల్దార్ కి వినతిపత్రం చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ యాక్టివిటీ సెక్రటరీ కసిరెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్ర యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిందని ఉద్యోగాల భర్తీలో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయని విమర్శించారు. ఆగస్టు 1 తేదీ నుంచి విద్యార్థులు యువత ఏపీ జెన్ జి వార్ పేరుతో రోడ్లమీద గలమెత్తి పోరాటం చేస్తుంటే ఈ డబల్ ఇంజన్ సర్కార్ నిమ్మకు నిరత్తినట్లు వివరిస్తుందని విమర్శించారు . డీఎస్సీ లో అక్రమాలు జరిగాయని ఆధారాలతో సహా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చూపిస్తున్నప్పటికీ వాటి మీద విచారణ కూడా ఆదేశించకపోవడం రాష్ట్రంలో ఉన్న యువత పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది నిదర్శనమని అన్నారు. నీట్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు యువకులు పోరాటాలు నిర్వహించడంతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి రాజీనామా చేశారన్నారు. మరి రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీలో అక్రమాలు జరిగాయని సోషల్ మీడియాలో ఫోన్ సంభాషణ వైరల్ అవుతున్న వాటి మీద ఎటువంటి స్పందన కూడా లేకపోవడం దుర్మార్గమని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ ఆరోపణల పైన వెంటనే సిబిఐ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధంగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు దాదాపు 10,000వేల కోట్లు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టి రాష్ట్రంలోని విద్యార్థిని ,విద్యార్థులను మోసం చేసిందని, దానివల్ల విద్యార్థులకు కళాశాలలో కోర్సు పూర్తయిన సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. యువ గలం పాదయాత్రలో ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని కుప్పం నుండి శ్రీకాకుళం వరకు ఉరువాడ తిరిగి హామీలు ఇచ్చి ప్రభుత్వము వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు నిరుద్యోగ భృతి ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు . ఈ అక్రమాలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం కదిరి పట్టణ అధ్యక్షుడు సాయి నిఖిల్ రెడ్డి, రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి జైనుల్లా, వైయస్ఆర్సీపీ కదిరి పట్టణ అధ్యక్షుడు బాబ్జాన్, రూరల్ మండల కన్వీనర్ మణినాయక్, నల్లచెరువు మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి, తనకల్లు మండల కన్వీనర్ అశోక్ కుమార్ రెడ్డి ,గాండ్లపెంట మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి ఎన్ పి కుంట మండల కన్వీనర్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు భాస్కర్ , కార్యదర్శి గంగాధర్, జిల్లా మహిళా కార్యదర్శి లక్ష్మీదేవి, బూత్ కమిటీ విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు మోహిద్దీన్ ఖాన్, విద్యార్థి నాయకులు, యువతి,యువకులు, రోషన్ ,సుహేల్, సోమేష్, అనిల్ శశి నాయక్, బాబా, మహమ్మద్ రఫీ, విద్యార్థినీ, విద్యార్థులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి శ్రేణులు తెలిపారు.

## డి ఎస్సీ అవకతవకలపై విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి.
**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.**






**ధర్మవరం ఆగస్టు 10 సాయంకాలం సీమ వార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, అలాగే విద్యాదీవెన--వసతిదీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిర్వహించిన కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ బకాయిలు, ఉద్యోగ అవకాశాలు, డీఎస్సీ--2025 నియామకాల పారదర్శకత వంటి అంశాలను ఈ ర్యాలీలో ప్రధానంగా ప్రస్తావించారు. అదేవిదంగా డీఎస్సీ--2025పై సీబీఐ విచారణ, నారా లోకేష్ రాజీనామా, విద్యాదీవెన--వసతిదీవెన బకాయిల విడుదల, నిరుద్యోగ భృతి అమలు చేయాలి అని డిమాండ్ చేశారు .లేదంటే తన పదవికి రాజీనామా చేసి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని కోరారు. అనంతరం ఆర్డీఓ కి వినతి పత్రం అందశేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# మోడీ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు ప్రతిఘటన





జయప్రదంగా జైల్ భరో
కార్మిక సంఘాల నాయకుల అరెస్టు, విడుదల

**ధర్మవరం రూరల్ ఆగస్టు 10 సీమవార్త సాయంకాలం :** సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో తలపెట్టిన జైల్ భరో విజయవంతం అయినట్టు కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. ధర్మవరంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించగా పోలీస్ స్టేషన్ కు ఆందోళనకారులను తరలించి అనంతరం విడుదల చేసారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, శ్రామిక మహిళ జిల్లాకన్వీనర్ దిల్షాద్, సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.హెచ్. భాషా మాట్లాడుతూ, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసవేతనం నేటి ధరలకు అనుగుణంగా 31వేలు చెల్లించాలని, తక్షణం 12వ పీఆర్సీ ప్రకటించి, బకాయి 6 డీఏలను చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, వ్యవసాయాన్ని దివాలా తీయించే అమెరికాతో చేసుకునే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, కనీస పెంక్షన్ 9 వేలు చెల్లించాలని, ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 700 చెల్లించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు, పంట నష్టపరిహారం ఇవ్వాలని, స్కిం వర్కర్లను, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం గత 12 ఏళ్ల కాలంలో కార్మికులు ప్రభుత్వాన్ని కోరిన ఏ ఒక్క డిమాండ్ కూడా పరిష్కరించలేదని, అదాని, అంబానీ కార్పొరేట్ కార్యాలయాల నుండి అందిన ఆదేశాలను తూచా తప్పకుండా మోడీ ప్రభుత్వం చట్టాల రూపంలో కార్మికులపై, రైతులపై రుద్దుతుందని విమర్శించారు. దేశానికి ఈ కార్పొరేట్ విధానాల నుండి విముక్తి కోసం విద్యార్థులు, కార్మికులు, రైతులు ఐక్యంగా మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఆదేశాల మేరకు ఆపరేషన్ సింధూర్, రష్యా నుంచి చవక ఆయిల్ కొలువు కొనుగోలును మోడీ ప్రభుత్వం నిలుపుదల చేయడం దేశ ప్రజల సార్వభౌమాధికారాన్ని అమెరికాకి తాకట్టు పెట్టారని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ల లాభాలకు గ్యారెంటీ చేయడం కోసమే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్లలు తెచ్చారని, రోజుకు 176 ఇస్తే సరిపోతుందని జాతీయ కనీస వేతనాన్ని నిర్ణయించడం ఎవరి ప్రయోజనాలకని ప్రశ్నించారు. ఇప్పుడు అమెరికా ఒత్తిడి మేరకు వ్యవసాయ, డైరీ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లోకి మోడీ ప్రభుత్వం తీసుకురావడాన్ని రైతులు వ్యతిరేకిస్తున్నారన్నారు. అమెరికా వీసా, మాస్టర్ ఆర్థిక సంస్థల ఒత్తిడి మేరకు ఉచితంగా అందించే యూపీఐ సేవలపై పన్ను విధించిన విషయం ప్రజలు గమనించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతుల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్ నివాళులు.
**టిడిపి కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించిన కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్.**



**గోరంట్ల ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.** దేశం కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ మురళీ నాయక్ జయంతి సందర్భంగా గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ మరియు రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, వానవోలు సింగల్ విండో అధ్యక్షులు రమణ,రంగనాథం,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

సోమవారం
10 ఆగస్టు 2026

# పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత భారీ ర్యాలీ

**మడకశిర ఆగస్టు 10 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ.గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు , రాష్ట్ర వక్కలిగా విభాగ అధ్యక్షులు రంగేగౌడ్ , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ఆధ్వర్యంలో పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ--2025 అవకతవకలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. అని డిమాండ్ చేశారు.

**డీఎస్సీ నియామకాలపై తక్షణం సీబీఐ విచారణ చేపట్టాలి.**

నిరుద్యోగులకు నెలకు ?3,000 నిరుద్యోగ భృతి ఇవ్వాలి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులపై ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగభృతి హామీని తక్షణమే అమలు చేసి నిరుద్యోగ యువతకు అండగా నిలవాలని కోరారు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున మరింత బలమైన ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని



అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు,
ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ రెడ్డి, మండల కన్వీనర్లు, కళ్ళుమరి శ్రీరాములు, కన్వీనర్లు త్రిలోక నాథ్, యంజారే గౌడ్, పట్టణ కన్వీనర్ ఓంకుమార్,
రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర ఆర్టిఐ విభాగం కార్యదర్శి సత్యనారాయణ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, శేషాద్రి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, మాజీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రేకులకుంట హనుమంతు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి అన్సర్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్, జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసింబేగ్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, నియోజకవర్గ బూత్ మేనేజర్ మల్లికార్జున, నియోజకవర్గ రాజ సెల్ అధ్యక్షులు శివన్న, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, నియోజక



వర్గం పబ్లిసిటి అధ్యక్షులు సికిందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ రెడ్డి, అకంపల్లి నాగభూషణ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు దివాకర్, మండల్ వాలంటరీ విభాగం అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు రవికుమార్, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, పట్టణ కార్యదర్శి నరసింహస్వామి, పంచాయితీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, నరసేగౌడ్, మంజునాథ,కిశోర్, చాంద్ బాషా, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు రుద్రప్ప, నాగభూషణ్ రెడ్డి, నరసింహులు, నాగేంద్రప్ప, మల్లేషప్ప, సుదర్శన్, వడ్రపాల్యశీ మంజునాథ్, లక్ష్మీనారాయణ గౌడ, నరసింహమూర్తి, కార్యదర్శులు, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మండల కన్వీనర్లు,మండల అనుబంధ విభాగం అధ్యక్షులు, కార్యదర్శులు, పట్టణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ డీలర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శిలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పెద్ద ఎత్తున తమ నిరసనను తెలియజేశారు..

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన వైద్య సిబ్బంది



**సోమందేపల్లి ఆగష్టు 10 సీమ వార్త సాయంకాలం** రాష్ట్రీయ బాల ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పాపిరెడ్డి పల్లి వద్ద గల కేజీబీవీ పాఠశాలను వైద్యాధికారి ఓంకార్ సూచనల మేరకు సోమవారం మండల ఆరోగ్య వైద్య సిబ్బంది సందర్శించారు. పాఠశాలలోని వంటగది, మరుగు దొడ్లు పరిశీలించారు. సంబంధిత సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం బాలికలకు బరువు, ఎత్తు, బి.పి, రక్తహీనత, వినికిడి సమస్య, దృష్టి సమస్య,పోషకాహార లోపాలు మొదలగు వాటిని పరీక్షించారు. ఈ కార్యక్రమాలలో ఆరోగ్య పర్యవేక్షకులు పార్వతమ్మ, రవీంద్ర, శ్యామలమ్మ, సిహెచ్ఓ శిరీష, ఆశాలు శాంతి, సరస్వతి, ఏఎన్ఎం లు గంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## “జైల్ భరో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తిలో మడకశిరలో పట్టు రైతుల సంఘం ఆధ్వర్యంలో నిరసన



**మడకశిర ఆగస్టు 10 సీమ వార్త సాయంకాలం** దేశవ్యాప్తంగా నిర్వహించిన “జైల్ భరో (క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి)” కార్యక్రమంలో భాగంగా మడకశిర పట్టణంలో సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు సోమకుమార్ పట్టు రైతుల సంఘం కార్యవర్గ సభ్యుడు యోగానంద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే చర్యలు చేపట్టాలని, రైతులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రామాంజనేయులు, శ్రీదేవి, పట్టు రైతుల సంఘం నాయకులు వేమరెడ్డి, రంగనాథ్, గోవిందప్ప, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## నేతన్న నేస్తం అందలేదని చేనేత కార్మికుల ధర్నా





**ధర్మవరం రూరల్ ఆగస్టు 09 సీమవార్త సాయంకాలం :** అర్హులైన చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అందలేదని నిరసిస్తూ సోమవారం ధర్మవరంలో చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు. కష్టపడే పని చేసే చేనేత కార్మికులను పక్కనపెట్టి అనర్హులైన వారికి నేతన్న నేస్తం పథకం డబ్బులు వారు బ్యాంకు ఖాతాలలో జమ కావడం పట్ల చేనేత కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణంలోని కదిరి గేటు చేనేత విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి బస్సులు, ఇతర వాహనాలను అడ్డుకున్నారు. చేనేత కార్మికులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అర్హులైన చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అందించకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి పథకం అందించాలన్నారు.

## సర్కారు బడికి నిఘా నేత్రాలు.

ఎం ఆర్ సి ఆవరణలోని....ప్రభుత్వ పాఠశాలలో సిసి కెమెరాల ప్రారంభోత్సవం.

డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కిష్టప్ప చేతుల మీదుగా ప్రారంభం.





**గోరంట్ల ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.** పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలోని ప్రభుత్వ పాఠశాల భద్రత నిమిత్తం జిల్లా విద్య శాఖ అధికారి మీదుగా సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో భద్రత కోసం కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ నిధులు కొన్ని ప్రాంతాల్లో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, ఎక్స్ వార్డ్ మెంబర్ దేవాంగం నాగరాజు, ఎస్ఎంసి చైర్మన్ పురుషోత్తం వైస్ చైర్మన్ డి శామీర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాల్లో పెనుగొండ డివైఈవో కే జాన్ రెడ్డప్ప గోరంట్ల మండల మండల విద్యాశాఖ 2 గోపాల్ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ఉపాధ్యాయులు కె లిచాంద్ భాషా, నరసింహులు. రజితమ్మమరియు నిర్మల ఎంఆర్సి సిబ్బంది.ఈ సందర్భంగా డివైఈవో జాన్ రెడ్డప్ప, మండల విద్యాశాఖ అధికారి-2 కె గోపాల్, పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు జీ విద్యాసాగర్ మరియు పాఠశాల సిబ్బంది కలిసి సన్మానించడం జరిగినది

## జనం కోసం... జనతా వారధితో జనతా నేతలు.

.....జనతా వారధి పేరు తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతి.

.... ఎంపీడీవో కమల భాయ్ కి ఫిర్యాదు చేసిన... గోరంట్ల మండల బిజెపి శాఖ.




**గోరంట్ల ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించి, అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం మండల ఎంపీడీవో కమల బాయ్ కి వినతి పత్రం అందజేశారు.మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నామని, ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం మరియు మౌలిక వసతుల దృష్ట్యా సమస్యలను తక్షణమే పరిష్కరించవలసిందిగా వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా నెలకొన్న సమస్యల్లో భాగంగా గోరంట్ల పట్టణంలోని ఒకటో వార్డు మోహన్ రావు కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే మండలంలోని ఎగువ గంగంపల్లిలో నిరుపయోగంగా ఉన్న హాస్పిటల్‌ను అభివృద్ధి చేసి, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలి. ఇందుకు అవసరమైన నిధులను కేటాయించాలని పేర్కొన్నారు. 4వ వార్డులో పులేరు రోడ్డులో సీసీ రోడ్డు నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,పై సమస్యలన్నీ ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలు కావడంతో, సంబంధిత అధికారులతో పరిశీలన చేయించి, వీలైనంత త్వరగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులను చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీ నారాయణ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటాచలం మండల ప్రధాన కార్యదర్శి భజంత్రీ శంకర స్టేట్ కౌన్సిల్ నెంబరు సింగల్ విండు డైరెక్టర్ పూల గంగాధర్ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు





**మడకశిర ఆగస్టు 10 సీమ వార్త సాయంకాలం** పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పర్యటించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సభ్యులు డా. డి. శ్రీనివాస మూర్తి, వి. గాంధీ బాబు, మధుసూదన్ రావు పోలవరం జిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులతో మమేకమై, వారి అద్భుతమైన సంప్రదాయాలు, సంస్కృతి, కళలు, జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకున్నారు. ప్రకృతితో సహజీవనం చేస్తూ వారు పెంపొందించుకున్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ పరిరక్షణ పద్ధతులు, జీవ వైవిధ్య సంరక్షణ పట్ల వారి నిబద్ధత ఎంతో విలువైనది. గిరిజన బాలల విద్య, ఆరోగ్యం, పోషణ, భద్రత, హక్కులు కాపాడటంతో పాటు, వారి ప్రత్యేకమైన సంస్కృతి మరియు వారసత్వాన్ని పరిరక్షించడం కూడా మన బాధ్యత అని తెలిపారు. ఆదివాసీ సంస్కృతిని గౌరవిద్దాం...ప్రకృతిని కాపాడుదాం...జీవ వైవిధ్యాన్ని పరిరక్షిద్దాం...గిరిజన బాలల భవిష్యత్తును భద్రపరుద్దాం అని పిలుపునిచ్చారు.

## చెరువుల్లో...జంగిల్ క్లియరెన్స్

.... మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతులమీదుగా పనులు ప్రారంభం.

.... హాజరైన రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి నరేష్.



**గోరంట్ల ఆగస్టు 10 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని గౌనివారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి చెరువు లో 5 లక్షల అంచనా వ్యయంతో జంగిల్ క్లినింగ్ కార్యక్రమన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. పనుల ప్రారంభంలో భాగంగా చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో స్థానిక నాయకులు మండల నాయకులను పూలమాలలు చాలా వాళ్ళతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్,టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గౌనివారిపల్లి సింగల్ విండో అధ్యక్షులు రవిమోహన్, కమ్మలవాండ్లపల్లి చెరువు సంఘము అధ్యక్షులు వేణుగోపాల్,మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్ తిరుపాల్,స్టోర్ డీలర్ నాగభూషణం,గోరంట్ల టౌన్ 6మ్యాన్ కమిటీ సభ్యులు నిమ్మల శ్రీధర్,ఇరిగేషన్ ఏ ఈ లక్ష్మీనారాయణ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆదినారాయణ, ప్రభాకర్,నరసింహామూర్తి, వేణుగోపాల్,మల్లిఖార్జున, నీరుగంటి నరసింహులు,డీలర్ చంద్రశేఖర్,ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్,మంజునాథ్,నరేష్,ఖ. మహేంద్ర,వెంకటేష్,సోమశేఖర్, పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881